క్లుప్తంగా

ఆత్మవిశ్వాసానికి కరాటే



కాజీపేట అర్బన్: బాలికలు ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగేందుకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ (సీఎంఓ) రాధ తెలిపారు. కాజీపేట మండలం న్యూశాయంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆమె హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎంఎం.స్వామి, కరాటే మాస్టర్ కరుణాకర్, ఉపాధ్యాయులు దేవమణి, రవీందర్‌రాజు, భాస్కర్, పుష్పలత, సరళ, సుమలత, నరేందర్, ఉపేందర్, ఎస్ఎంసీ చైర్మన్ జూపాక రమేష్ పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి

మామునూరు: వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.40 వేల చొప్పున నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీజేపీ నాయకులతో కలిసి నేల కొరిగిన మొక్కజొన్న, మిర్చి, ఇతర పంటలను సోమవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని రైతలందరికి కేంద్రం ప్రవేశపెట్టి ఫసల్ బీమా యోజన పథకం దాదాపు అన్ని రాష్ట్రాల్లో అమలవుతోందని తెలిపారు. తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫసల్ బీమా అమలుపై దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.


కాజీపేట అర్బన్: అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం అందజేయాలని రైతులు కోరారు. ఈమేరకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కుమ్మరిగూడెంలోని మూడెకరాల మామిడితోటలోని మామిడి పండ్లు అకాల వర్షానికి నేలరాలిపోయాయని మడికొండకు చెందిన మల్లేష్ వారితో చెప్పారు. తమ వరి, మొక్కజొన్న పంటలకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని తరాలపల్లి గ్రామానికి చెందిన రైతులు పుల్యాల రవీందర్‌రెడ్డి, రమేష్ కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



కరీమాబాద్: రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీపీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల్లో ఫీజులో 50 శాతం రాయితీ కల్పించడమే కాకుండా పాఠ్య పుస్తకాలు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాచర్ల చిన్నారావు, సాయి, వెంకన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూక్య అమర్‌సింగ్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఎకనామిక్స్ విభాగం పరిశోధకుడు భూక్య అమర్‌సింగ్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ట్రైబల్ డెవలప్‌మెంట్ ఇన్ తెలంగాణ – ఏ కంపారేటివ్ స్టడీ ఆన్ ట్రైబల్ గ్రూప్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి భూక్య అమర్‌సింగ్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఎకనామిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి పర్యవేక్షణలో అమర్‌సింగ్ తన పీహెచ్‌డీ పూర్తి చేశారు.

ఆహారాన్ని వృథా చేయొద్దు

హన్మకొండ: మిగిలిన ఆహారాన్ని వృథా చేయొద్దని, దాంతో కంపోస్టు ఎరువు తయారు చేసి వాడుకోవాలని పెర్ని ఫౌండేషన్ అధ్యక్షుడు పెళ్ళి ఉపేందర్ రెడ్డి సూచించారు. హనుమకొండ భవానినగర్‌లో పేర్ని ఫౌండేషన్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. జ్యోతి, నేతాజీ, రాంచందర్, రాహుల్, సాగర్ పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో పూజలు

కాశిబుగ్గ: మాస శివరాత్రిని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున కాశీ విశ్వేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మధ్యాహ్నం అన్నంతో అలంకరించి అన్నపూజ చేశారు. పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, పోశాలు, పెద్దన్న, పుష్పలత, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వరంగల్ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరారు. ఈమేరకు వరంగల్, హనుమకొండలోని కలెక్టరేట్లలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతిపత్రాలు అందజేశారు. నగరంలో పలు చోట్ల చేపల మార్కెట్లు నిర్మించాలని, 10 ఎకరాల స్థలంలో రూ.50కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఎక్స్‌పోర్టు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ మత్స్యకారుల సంఘం (టీఎంకేఎంకేఎస్) రాష్ట్ర కార్యదర్శి గొడుగు వెంకట్ డిమాండ్ చేశారు. వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన చేపల విక్రయదారులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం, అధికారులకు వినతి పత్రం అందజేశారు.

సెల్ఫ్ డిఫెన్స్‌లో అవకాశం కల్పించాలి

హన్మకొండ అర్బన్: ప్రభుత్వం ఆత్మరక్షణ, ఆరోగ్యం కోసం అవగాహన కల్పించే కార్యక్రమాల్లో తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కరాటే తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కిక్ బాక్సింగ్ (కర్రసాము) కోచ్ ఇమ్మడి సంజీవ్‌కుమార్ కోరారు. ఈమేరకు ప్రజావాణిలో హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.

నష్టపోయిన వారిని ఆదుకోవాలి

ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన గుడిసెవాసులకు ప్రభుత్వం 25 కిలోల బియ్యం, ప్రతి ఇంటికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయంగా అందించి ఆదుకోవాలని సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. అలాగే రైతులకు న్యాయం చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న నేతలు, మత్స్యకారులు

అసైన్డ్ భూమిని కాపాడాలి

హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట (సుబ్బాయపల్లి) గ్రామంలో సర్వే నంబర్ 190లో ఉన్న 6.30 ఎకరాల భూమిని ప్రభుత్వం దళిత నిరుపేద కుటుంబాలకు అసైన్డ్ చేసిందని బాధితులు గుర్తుచేశారు. కబ్జాదారుల నుంచి కాపాడాలని గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

ఏఓను తక్షణమే సస్పెండ్ చేయాలి

జిల్లా డీఐఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఓ హరిలాల్ తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఏఐఎస్‌బీ, టీఎస్ఎఫ్, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.



హనుమకొండ కలెక్టరేట్ వద్ద దేవన్నపేట వాసులు

ప్రభుత్వ భూములను కాపాడాలి



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లకు ఆనుకొని ఉన్న రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, ఈక్రమంలో వాటిని పరిరక్షించాలని బీఎస్పీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్ కోరారు. ఈమేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధిని పట్టించుకోని పాలకులు

కాజీపేట రూరల్: కాజీపేట అభివృద్ధిని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. బాపూజీనగర్ – కడిపికొండ బ్రిడ్జి వద్ద హాథ్ సే హాథ్ హాత్ జోడో యాత్రను నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. అనంతరం, 47వ డివిజన్ పరిధిలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో షేక్ అజ్గర్, మహ్మద్ అంకూస్, తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మేకల ఉపేందర్, ఎంవి.రాజు, ఇప్ప శ్రీకాంత్, శివకృష్ణ, మానస, మధు, విజయ్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్లగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. కాజీపేట 47వ డివిజన్‌లో సోమవారం చేపట్టిన హాథ్ సే హాథ్ అభియాన్ యాత్రలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు న్యాయం జరిగిందని వివరించారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. కార్పొరేటర్ విజశ్రీ, బాబు, విద్యాసాగర్, నాగేష్, రాజిరెడ్డి, కుమార్, మధుకర్, రాజ్‌కుమార్, అశోక్, నాగరాజు, విలియమ్స్, వంశీ, శివాజీ పాల్గొన్నారు.

కల్వర్టు పనులు ప్రారంభించాలి

ఖిలా వరంగల్: కాంట్రాక్టర్ అలసత్వం.. పాలకుల నిర్లక్ష్యంతో నిలిచిన శాకరాశికుంట ప్రధాన కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నాయకుడు కుసుమ సతీష్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ – కరీమాబాద్ రోడ్డులోని శాకరాశికుంట ప్రధాన డ్రైయినేజీతోపాటు కల్వర్టు పనులను బీజేపీ నేతలతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ శాకరాశికుంట ప్రధాన రహదారి నాలాకు గతేడాది నుంచి మరమ్మతులు జరుగుతున్నాయని అన్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతం నుంచి వ్యాపార వాణిజ్య వర్గాలు, దినసరి కూలీలు, గుమాస్తాలు, వేలాది జనం ప్రతిరోజు ఈ దారిలో ప్రయాణం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు రాజేందర్, కేశెట్టి భాస్కర్, ఒంటెల ప్రసాద్, దుస్సా శివప్రసాద్, హరిబాబు, పనికిల శ్రీనివాస్, పొగాకు సమ్మయ్య, శ్యామల లక్ష్మణ్, సురేష్, రాజయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



నాలాను చూపుతున్న నాయకులు

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

వరంగల్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులను శిక్షించి, ఈ సంఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు డిమాండ్ చేశారు. పార్టీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్‌గుప్త అధ్యక్షతన పోచమ్మ మైదాన్ సెంటర్‌లో సోమవారం నిరసన దీక్ష నిర్వహించారు. నాయకులు కుసుమ సతీష్, అచ్చ విద్యాసాగర్, ఘంటా రవికుమార్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్‌షా, సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం చేతగాక రాష్ట్ర ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరలేపిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలెపాక మార్టిన్‌లూథర్, కనుకుంట్ల రంజిత్, కె.మహేష్, వెంకటేష్, ప్రసాద్, రజినిష్ నేత, టి.వెంకట్‌గౌడ్, సుమన్‌ఖత్రి, అమరీష్, విజయ్, కోట సతీష్, కోమకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

హన్మకొండ అర్బన్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బాధ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ ముట్టడికి సోమవారం ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, రాజు, కృష్ణ, గణేష్, నాయకులు, తదితరులు ఉన్నారు.

నియామకం

మార్కెట్ కమిటీ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా సారంగపాణి



వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగపురి సారంగపాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడిగా వేణు



కరీమాబాద్: రజక అభివృద్ధి సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రంగశాయిపేటకు చెందిన కత్తెనపల్లి వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన రావుల సుదర్శన్, రాజన్‌బాబు, రవికుమార్, సురేందర్‌కు వేణు కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా దేవేందర్



హసన్‌పర్తి: గౌడ సంఘం ఎర్రగట్టు గుట్ట కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మూల దేవేందర్, ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల రాజేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పెరుమళ్ల తిరుపతిగౌడ్, కోశాధికారిగా వల్లాల యుగేందర్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పంజాల సారయ్య, అంజయ్యగౌడ్‌తో పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడిగా ఎల్లేష్

కాజీపేట రూరల్: కాజీపేట పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడిగా గబ్బెట ఎల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ఆయనకు నియామక పత్రం అందజేశారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రావు

కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రారంభించడానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈనెల 23వ తేదీన వస్తున్నారని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కాజీపేట 62వ డివిజన్ సోమిడిలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కార్పొరేటర్ సంకు నర్సింగ్, ఆర్టీఏ కమిటీ సభ్యుడు కాటపురం రాజు, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సుంచు కృష్ణ, నార్లగిరి రమేష్, అయ్యాల దానం, జోరిక రమేష్ పాల్గొన్నారు.

ముస్లింలకు ప్రభుత్వం పెద్దపీట

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఏకశిలనగర్‌లోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్లా ఖాసిం షాహిద్ దర్గా అభివృద్ధి కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు సోమవారం రాత్రి జరిగాయి. ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్ జంక్షన్‌లోని ఈద్గా మసీదు నుంచి పురవీధుల్లో జెండాను ఊరేగించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ బాధ్యులు నహిమొద్దీన్, చాంద్‌పాషా, హసన్, తాహేర్, అమ్జద్, యాకూబ్, సంజరీ, నేహల్, ఎండి.యాకూబ్, హైమద్‌ఖాన్, మాషూక్ అలీ, ఎండి.గౌస్, పాషా, ఫసీ పాల్గొన్నారు.



హజ్రత్ సయ్యద్ దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న జబ్బార్, ముస్లిం మత పెద్దలు

ప్రతీ నీటిబొట్టును పొదుపుగా వాడాలి

హసన్‌పర్తి: ప్రతీ నీటిబొట్టును పొదుపుగా వాడుకోవాలని హసన్‌పర్తిలోని సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట రాంబాబు సూచించారు. ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలను పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమిలో 70శాతం నీరు ఉన్నప్పటికీ దానిలో కేవలం 20శాతం నీరు మాత్రమే చెరువులు, కుంటలు, బావులు, నదుల ద్వారా అందుతోందని వివరించారు. జీవన శైలిలో మార్పుల వల్ల కాలుష్యం, ఉష్ణోగ్రతలు పెరిగి భూమి లోపల ఉన్న నీటిని పీల్చివేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న విద్యార్థినులు

బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత



నగదు అందిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

రామన్నపేట: నగరంలోని 5వ డివిజన్‌కు చెందిన పాత శృతికి ఇటీవల జరిగిన ప్రమాదంలో కాళ్లకు గాయాలు కాగా, ఆమె కూతురు చేయి విరిగింది. ఈక్రమంలో బాధిత కుటుంబాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు మధు సోమవారం పరామర్శించారు. మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, నగదు, కుట్టు మిషన్ అందించారు. ఐవీఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మహేష్‌బాబు, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త వీరన్న, ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, రఘురామ్, నరేష్, శ్రీధర్, ఏసీపీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు అంజనీదేవి, రవిచంద్ర, అభిషేక్, మాడిశెట్టి శ్రీనివాస్, మధుకర్, నాగభూషణం, జ్యోతి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని భూస్థాపితం చేస్తాం

కాశిబుగ్గ: మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని రాష్ట్రంలో భూస్థాపితం చేస్తామని ఎమ్మార్పీస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ హెచ్చరించారు. కొన్ని రోజులుగా చేస్తున్న ఎమ్మార్పీఎస్ పాదయాత్ర సోమవారం కాశిబుగ్గ మీదుగా సాగింది. ఈక్రమంలో కాశిబుగ్గ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏప్రిల్ 4న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మంద కుమార్, ఉదయ్, రాధిక, మల్లన్న, రాజు, అశోక్, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ సంగ్రామ పాదయాత్రకు స్వాగతం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండకు చేరుకున్న మాదిగల సంగ్రామ పాదయాత్రకు మాదిగ సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జ్ మంద కుమార్‌మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంగ్రామయాత్ర సారథి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ మాటాడారు. కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్, బొక్కల నారాయణ, బొడ్డు శాంతిసాగర్, కొట్టె కళ్యాణ్, చిలుక రాజు, వస్కుల ప్రణయ్, సాదిరం రాజు, పుల్లూరు కరుణాకర్, కట్ట రాజశేఖర్, ముఖేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఇన్సూరెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మడికొండ: మడికొండ గ్రామానికి పార్టీ కార్యకర్త వస్కుల రాజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.2 లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు. అలాగే, గ్రామానికి చెందిన మరో నలుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

రామన్నపేట: అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గుండు సుధారాణి సూచించారు. నగరంలోని 29వ డివిజన్‌లోని కుంటి భద్రయ్య ఆలయ సమీపంలోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు.

సోమిడిలో కంటి వైద్య శిబిరం

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడిలో సోమవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

పెద్దమ్మతల్లి జాతరను ఘనంగా నిర్వహిస్తాం

ఖిలా వరంగల్: రాజకీయాల అతీతంగా అందరి సహకారంతో పెద్దమ్మతల్లి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, బీఆర్ఎస్ నాయకుడు బోగి సురేష్, ముదిరాజ్ ప్రతినిధులు సంగరబోయిన ఉమేష్, చందర్, సిరబోయిన వాసుదేవ్ తెలిపారు. ఈనెల 22వ తేదీన జరగనున్న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఖిలా వరంగల్ తూర్పుకోటలోని పెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో జాతర ఏర్పాట్ల పనులను వారు సోమవారం పరిశీలించి మాట్లాడారు.

ఏకశిలలో ముందస్తు ఉగాది వేడుకలు

నయీంనగర్: హనుమకొండ కేయూసీ రోడ్డులోని ఏకశిల హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలను సోమవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో వచ్చి ఉగాది పచ్చడి, భక్ష్యాలను ఆరగించారు. విద్యార్థులు పంచాంగ పఠనం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో చిన్నారులు సందడి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, నీల సుష్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థాయి పెంపు

హన్మకొండ: ట్రాన్స్‌ఫార్మర్ స్థాయి పెంపుతో గోపాల్‌పూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ అన్నారు. హనుమకొండ గోపాల్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం బిగించారు.

ఐపీఎల్ సీజన్ –3 విజేత సాహిల్ –11

దేశాయిపేట: ఈనెల 17నుంచి దేశాయిపేటలోని సీకేఎం మైదానంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ సీజన్ –3 క్రికెట్ పోటీల్లో సోమవారం జరిగిన ఫైనల్ పోటీలో సాదాబ్ –11జట్టుపై సాహిల్ –11 విజయం సాధించిందని అల్‌ఫతే క్రికెట్ క్లబ్ నిర్వాహకులు మహ్మద్ అమీర్, జబ్బార్ తెలిపారు. విజేత జట్టుకు సాఫా మార్బుల్స్ ట్రేడర్స్ అధినేత మహ్మద్ అమీర్‌పాషా ట్రోఫీ అందించారు.

కాజీపేట జంక్షన్‌లో అన్నదానం

కాజీపేట రూరల్: ఫర్ యు సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకుల ఆధ్వర్యంలో కాజీపేట జంక్షన్‌లో సోమవారం రాత్రి అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు సందీప్, రాజేష్, బొల్లె భరత్, కిరణ్, శ్రావణ్, బంటి, సన్నీ పాల్గొన్నారు.

23న ప్రవాసీ రెడ్డి ప్రథమ వార్షికోత్సవం

నయీంనగర్: ఈనెల 23న ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు నూకల అంజివర్ధన్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

కాశిబుగ్గ: వరంగల్ 35వ డివిజన్ శివనగర్ వినాయ గుడి వద్ద విరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి శివనగర్ వినాయక గుడి ఎదురుగా ఉన్న చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడింది.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలు కాగా, ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున భార్య మృతి చెందిందని ఎస్సై కుమార్ తెలిపారు.

నిరుపేదలకు నివాస స్థలం కేటాయించాలి

మడికొండ: జీఓ నంబర్ 58, 59 ప్రకారం భూమిలేని నిరుపేదలకు నివాస స్థలాలు ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని సీపీఐ హనుమకొండ జిల్లా సమితి సభ్యుడు నేదునూరి రాజమౌళి డిమాండ్ చేశారు. మడికొండ శివారులోని రాజన్నబండ వద్ద గుడిసెలు వేసుకున్న స్థలాన్ని రాజమౌళి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కోరెపల్లి జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజన్నబండ వద్ద 12 నెలలుగా పోరాటం చేస్తున్న నిరుపేదలందరికి 160 గజాల స్థలం కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్నా పేదలు మరింత పేదలుగానే మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రమాదేవి, కనకలక్ష్మి, రాధిక, మాధవి, రజిత, సంధ్య, రజిత, శోభ, రాజయ్య, కుమార్ పాల్గొన్నారు.



గుడిసెవాసులతో మాట్లాడుతున్న రాజమౌళి

సత్ప్రవర్తనతో మెలగాలి

వరంగల్: ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరు కూడా ఎలాంటి తగాదాల్లో జోక్యం చేసుకోవద్దని సీఐ మహేందర్ హెచ్చరించారు. పోలీసుస్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల భూకబ్జాలు, బెదిరింపులు, డబ్బులు వసూలు చేయడం లాంటి పనులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు పోగుల శ్రీకాంత్, రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

బహిస్టు సమయంలో శుభ్రతపై అవగాహన



మాట్లాడుతున్న శ్రావణి

నయీంనగర్: బహిస్టు సమయంలో మహిళలు, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రతలపై నారి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు చెప్పారు. పీరియడ్ కేర్ కిట్లను కూడా పంపిణీ చేస్తున్నట్లు నారి సంస్థ కమ్యూనిటీ మేనేజర్ బాగి శ్రావణి తెలిపారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంహెచ్‌నగర్‌లో 5రోజులపాటు పీరియడ్ కేర్ కిట్ పంపిణీ డ్రైవ్ నిర్వహించినట్లు వివరించారు. గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకుంటే 98663 71239 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. పూర్ణ, యాట శ్రీలత, జుబేదా, సువర్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డికి సన్మానం

విద్యారణ్యపురి: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) మద్దతుతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డిని హైదరాబాద్‌లోని నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఆడిటోరియంలో సోమవారం సన్మానించినట్లు టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటరమణ, కార్యదర్శి ఉప్పుల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేసి ఆమోదించినట్లు వివరించారు.